# అల్లరి



## రంగులేయండి

## చెప్పుకోండి

- ఒంటి నిండా
  గాయాలు..
  కడుపు నిండా
  రాగాలు?
  **- పిల్లనగోవి**
- నన్ను కొడతారు.
  దేవుణ్ని మొక్కుతారు?
  **- గుడి గంట**

## తమాషా ప్రశ్నలు

- బొట్టు కాని బొట్టు?
  **- తాళిబొట్టు**
- మతి కాని మతి?
  **- శ్రీమతి**
- మర కాని మర?
  **- పడమర**

## మంచిమాట



మనకు ఒకరు సేవ చేసేకంటే.. మనం ఇతరులకు సేవ చేయడమే ఉన్నతమైంది!





**చుక్కల ఆధారంగా బొమ్మ గీసి, రంగులు వేయండి.**

## మీకు తెలుసా?




2024 లీపు సంవత్సరం. అందుకే, ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో 29 రోజులు ఉంటాయి. మనందరికీ ప్రతి నాలుగేళ్లకు ఒకసారి లీపు సంవత్సరం వస్తుంది. కానీ, చైనా, హిబ్రూ క్యాలెండర్లలో మూడేళ్లకు ఓసారి లీపు సంవత్సరం వస్తుంది.



**బొమ్మ ఆధారంగా అక్షరాలను సరైన క్రమంలో అమర్చండి.**

A E P H C

## హిందీ కథ

# తియ్య జామకాయలు

**ఒక జమిందారు** తాన ఎర్రి ఎంకన్న పని జేత్తుండె. వాడు ఏది జేసినా ఉల్టపల్ట ఉంటుండె. ఆయినె ఒకటి జెప్తె.. ఈడొకటి జేత్తుండె. ఈడు జమిందారు జామతోటకు కావలి ఉంటుండె. ఒకపారి జమిందారుకు ఆయినె తోటల పండిన జామకాయలు దినాల్నని బుద్ధి పుట్టింది. ఎంటనే తోటకాడ కావలున్న ఎంకన్నకు మతులబు పంపిండు. ఆని గురించి జమిందారుకు బాగ ఎరుక గన్క.. 'తియ్య తియ్యటియి.. ఎర్రెర్రటియి జామకాయలు తెంపి పంపు!' అంట జెప్పిండు. ఈడసలే ఎర్రి ఎంకన్ననాయె! 'తియ్యటియి ఎవ్వో, ఒగరుయి ఎవ్వో ఎట్ల దెల్వాలె?' అంట తాయిమాయైెండు. ఆఖరుకు ఆనికో ఇక మతు దోశింది. అందినకాడికి అన్ని శెట్లు ఎక్కి, దోరదోరగ పండిన కాయలన్ని దెంపి, గంపల వోశిండు. తియ్యతియ్యని పండ్లన్నీ సంచిల ముల్లెగట్టి.. తీస్కపోయి జమిందారుకు ఇచ్చిండు. సంచిని జూడంగనే.. ''ఎంకా! జామకాయలు తియ్యగున్నయా? ఒగరుగున్నయా?'' అంట అడిగిండు జమిందారు. ''అన్ని తియ్యతియ్యని పండ్లే దొరా!'' అంట జెప్పిండు ఎర్రి ఎంకన్న. ''నీకెట్ల దెలుసు!?'' అనుకుంట, జమిందారు సంచి దెరిశి సూడంగనే.. అన్ని జామకాయలు కొరికి ఉన్నయి.

... ✍ పత్తిపాక మోహన్



## పద్యం - భావం



**పెట్టిన దినములలోపల**
**నట్టడవులకైన వచ్చు నానార్థములున్**
**పెట్టని దినముల గనకపు**
**గట్టెక్కిన నేమి లేదు గదరా సుమతీ!**

**భావం :** ఇతరులకు దానం చేసిన రోజుల్లో దట్టమైన అడవి మధ్యలో ఉన్నప్పటికీ.. అక్కడ కావలసిన వస్తువులన్నీ దొరుకుతాయి. అదే ఇతరులకు దానం చేయని రోజుల్లో అయితే, బంగారపు కొండ మీద ఉన్నా.. అక్కడ అనుభవించదగినదేదీ దొరకదు. కాబట్టి, ఉన్నంతలో ఇతరులకు దానం చేయాలి.